# అడవిపై సర్వాధికార చట్టం.. కాగితాలకే పరిమితం

**అక్టోబర్ 09 తరువాయి**

**68. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. భూములను ఆక్రమించిన భూస్వామి వారి భూమిలోనే వారితో వెట్టి చాకిరీ చేయించేవారు. వెట్టి చేసేవారిని కంబారీలు అంటారు
2. వెట్టి చాకిరీ వ్యాపారుల ఆగడాలు అరికట్టడానికి 1958లో గిరిజన రైతు కూలీ సంఘాన్ని మేడిద రాములు అనే అధ్యాపకుడు ప్రారంభించాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –** భూములను ఆక్రమించిన భూస్వామి వారి భూమిలోనే వారితో వెట్టి చాకిరీ చేయించేవారు. వెట్టి చేసేవారిని కంబారీలు అంటారు. ఈ వెట్టి చాకిరీ వ్యాపారుల ఆగడాలు అరికట్టడానికి 1958లో గిరిజన రైతు కూలీ సంఘాన్ని మేడిద రాములు అనే అధ్యాపకుడు ప్రారంభించాడు.
- ఈయన ఎక్కువ కాలం నడపలేకపోయారు. దీంతో వెంపాటపు సత్యం, ఆదిభట్ల కైలాసం అనే ఇద్దరు ఉపాధ్యాయులు ఉద్యమాన్ని అందుకొని గిరిజనుల పక్షాన నిలిచారు.

**69. ఉద్యమ నేపథ్యంలో ఏర్పడిన సంస్థలు కాలానుక్రమంలో అమర్చండి.**
1. విప్లవ రచయితల సంఘం
2. జన నాట్య మండలి
3. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ – పీడీఎస్‌యూ
4. రాడికల్ విద్యార్థి సంఘం
ఎ) 1, 2, 3, 4 బి) 4, 3, 2, 1
సి) 1, 2, 4, 3 డి) 4, 3, 1, 2
**జవాబు : ఎ**

**వివరణ –**
1. విప్లవ రచయితల సంఘం (1970, జూలై 4)
2. జన నాట్య మండలి (1971)
3. ప్రోగ్రెసివ్ డెమోక్రటిక్ స్టూడెంట్ యూనియన్ – పీడీఎస్‌యూ (1974)
4. రాడికల్ విద్యార్థి సంఘం (1975)

**70. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. తరిమెల నాగిరెడ్డి, మొని గుహా కలిసి యూనిట్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవెల్యూషనరీ ఆఫ్ ఇండియా – యూసీసీఆర్ (ఎం.ఎల్)ను ఏర్పాటు చేశారు
2. 1975లో చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవెల్యూషనరీస్ సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలోని సీపీఐ(ఎం.ఎల్)లో విలీనం అయ్యింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –**
- తరిమెల నాగిరెడ్డి, మొని గుహా కలిసి యూనిట్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవల్యూషన్ ఆఫ్ ఇండియా – యూసీసీఆర్‌ఐను ఏర్పాటు చేశారు.
- బీహార్‌కు చెందిన విప్లవనేత సత్యనారాయణ సింగ్ 1971లో చారుమజుందార్‌తో విభేదాల వల్ల సీపీఐ(ఎంఎల్) నుంచి విడిపోయారు.
- చారుమజుందార్‌తో విడిపోయిన మరోనేత సంతోష్ రాణాతో సీపీఐ(ఎంఎల్) పార్టీని పునః నిర్మించారు.
- 1975లో చంద్ర పుల్లారెడ్డి నాయకత్వంలోని ఆంధ్రప్రదేశ్ కమిటీ ఆఫ్ కమ్యూనిస్ట్ రెవల్యూషనరీస్ సత్యనారాయణ సింగ్ ఆధ్వర్యంలోని సీపీఐ(ఎం.ఎల్)లో విలీనం అయ్యింది.

**71. 1980, ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా సీపీఐ (ఎం.ఎల్) పీపుల్స్ వార్ పార్టీని ఎవరు స్థాపించారు?**
ఎ) కొండపల్లి సీతారామయ్య
బి) మారోజు వీరన్న
సి) చంద్ర పుల్లారెడ్డి
డి) సత్యనారాయణ సింగ్ **జవాబు : ఎ**

**వివరణ –**
- 1980, ఏప్రిల్ 22న లెనిన్ జయంతి సందర్భంగా సీపీఐ పీపుల్స్‌వార్ పార్టీని కొండపల్లి సీతారామయ్య స్థాపించారు.
- 1980, జనవరి 6న జరిగిన పార్లమెంట్ ఎన్నికలను బహిష్కరించాలని ఆంధ్రరాష్ట్ర కమ్యూనిస్ట్ పార్టీ సీపీఐ పీపుల్స్ వార్ ఇచ్చిన పిలుపును అనుసరించి ఆంధ్రప్రదేశ్ రాడికల్ యువజన సంఘం, రాడికల్ విద్యార్థి సంఘం, రైతు కూలీ సంఘం మొదలైన శాఖలు 1979, డిసెంబర్ నుంచి 1980, జనవరి 5 వరకు ముమ్మరంగా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించాయి.

**72. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. 1860, ఏప్రిల్ 9న రామ్‌జీ గోండును అతని వెయ్యి మంది అనుచరులతో కలిపి బహిరంగంగా ఉరితీసి చంపారు
2. ప్రస్తుతం నిర్మల్ కోటలో రామ్‌జీ గోండు స్మారక చిహ్నం ఉంది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –**
- 1860లో నిర్మల్ జిల్లాలో రామ్‌జీ గోండు నాయకత్వాన బ్రిటిష్ వారికి వ్యతిరేకంగా తిరుగుబాటు లేవనెత్తగా దాన్ని నిర్మల్ పాలకులు అణిచివేశారు. నాటి తిరుగుబాటు నాయకుడైన రామ్‌జీ గోండు గిరిజనుల శక్తికి మెరిసే ఒక మచ్చుతునకగా నిలిచాడు.
- ఇతను తన గోండు ప్రజాసమూహాన్ని ప్రభావితం చేసి ముందుకు నడిపించిన నాయకుడు. 1860, ఏప్రిల్ 9న రామ్‌జీ గోండును అతని వెయ్యి మంది అనుచరులతో కలిపి బహిరంగంగా ఉరితీసి చంపారు. వారందరినీ ఒక విశాలమైన పెద్ద మర్రిచెట్టుకు ఉరితీశారు.
- తదనంతర కాలంలో ఆ చెట్టు వెయ్యి ఉరిల మర్రిగా నిలిచింది. ప్రస్తుతం నిర్మల్ కోటలో రామ్‌జీ గోండు స్మారక చిహ్నం ఉంది
- 1928 నుంచి 1940 వరకు రణభేరి మోగించిన కుమ్రం భీమ్ నిజాంకు సింహస్వప్నంలా మారాడు. జల్–జంగల్–జమీన్ (నీరు, అడవి, భూమి) అనే నినాదాన్ని ఇచ్చిన కొము రం భీమ్ అడవుల్లో జీవించే ప్రజలకు అడవి సంబంధిత అన్ని వనరులపై హక్కు ఉండాలని గట్టిగా నమ్మాడు.

**73. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. అడవి హక్కుల చట్టం 2004 ఆదివాసులకు అడవిపై సర్వాధికారాలు కల్పించింది
2. 1996లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన పెసా చట్టం ప్రతి ఆదివాసీ గుడారాన్ని గ్రామసభగా పరిగణించి మా ఊళ్లో–మా రాజ్యం పాలనా హక్కును ఆదివాసులకు ఇచ్చింది

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : బి**

**వివరణ –** 1996లో 73వ రాజ్యాంగ సవరణ ద్వారా ఏర్పడిన పెసా చట్టం ప్రతి ఆదివాసీ గూడారాన్ని గ్రామసభగా పరిగణించి మా ఊళ్లో–మా రాజ్యం పాలనా హక్కును ఆదివాసులకు ఇచ్చింది.
- అడవి హక్కుల చట్టం–2006 ఆదివాసులకు అడవిపై సర్వాధికారాలు కల్పించింది. కానీ, వీటి అమలు మాత్రం కాగితాలకే పరిమితమైంది

**74. కింది వాక్యాలను పరిశీలించండి.**
1. ఆదివాసీ ప్రాంతాల క్రమబద్ధీకరణ చట్టం 1949 ప్రకారం గోండ్, భిల్, చెంచు, కొండా రెడ్డి, నాయక్ పోడ్, కోలామ్, ప్రధాన్ మొదలైన తెగలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు
2. హైమన్ డార్ఫ్ భూపరాయీకరణ సమస్యను ట్రైబ్స్ ఆఫ్ ఇండియా : ది స్ట్రగల్ ఫర్ సర్‌వైవల్ (1982) అనే పుస్తకంలో వివరించాడు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : సి**

**వివరణ –** ఆదివాసీ ప్రాంతాల క్రమబద్ధీకరణ చట్టం 1949
- ఈ చట్టం ప్రకారం గోండ్, భిల్, చెంచు, కొండా రెడ్డి, నాయక్ పోడ్, కోలమ్, ప్రధాన్ మొదలైన తెగలను షెడ్యూల్డ్ తెగలుగా గుర్తించారు.
- ఈ చట్టం గిరిజన భూములను గిరిజనేతరుల పరాయీకరణ నుంచి రక్షణ కల్పించడానికి ఉద్దేశించడంతో పాటు, నోటిఫైడ్ ట్రైబల్ ఏరియాల్లో భూమి తగాదాల్లో సాధారణ రెవెన్యూ అధికారులు చట్టంలో జోక్యం చేసుకోకుండా నిరోధించగలిగింది.
- దక్కన్ ప్రాంత ఆదివాసీలపై ప్రత్యేకించి గోండులు, చెంచులపై పరిశోధన చేసిన హైమన్ డార్ఫ్ భూపరాయీకరణ సమస్యను ట్రైబ్స్ ఆఫ్ ఇండియా – ద స్ట్రగల్ ఫర్ సర్‌వైవల్ అనే పుస్తకంలో వివరించాడు.

**75. కింది వాక్యాలను పరిశీలించండి**
1. స్వాతంత్ర్యానంతరం అడవులను 1977లో 7వ షెడ్యూల్లో రాష్ట్ర జాబితాలో పొందుపరిచారు
2. 1977లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అడవులను రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చారు

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) 1 సరైనది బి) 2 సరైనది
సి) 1, 2 సరైనవి డి) పైవేవీ సరైనవి కావు
**జవాబు : డి**

**వివరణ –**
- స్వాతంత్ర్యానంతరం అడవులను 1976లో 7వ షెడ్యూల్‌లో రాష్ట్ర జాబితాలో పొందుపరిచారు. 1976లో 42వ రాజ్యాంగ సవరణ ద్వారా అడవులను రాష్ట్ర జాబితా నుంచి ఉమ్మడి జాబితాలోకి మార్చారు.
- దీనివల్ల అడవులపై రాష్ట్రానికి ప్రాబల్యం తగ్గి, కేంద్రానికి ప్రాబల్యం పెరిగింది.

**76. 2004, డిసెంబర్ 23న జీవో నం. 1091 ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కార మార్గాలను సూచించడానికి ఏర్పాటు చేసిన కమిటీ ఏది?**
ఎ) కోనేరు రంగారావు కమిటీ
బి) టీ గోపాలరావు రిటైర్డ్
సి) టీ పురుషోత్తమ రావు
డి) పొత్తూరు వెంకటేశ్వర రావు
**జవాబు : ఎ**

**వివరణ –**
- 2004, డిసెంబర్ 23న జీవో నం. 1091 ద్వారా వైఎస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం భూ సమస్యల పరిష్కార మార్గాలను సూచించడానికి మున్సిపల్ శాఖామంత్రి కోనేరు రంగారావు అధ్యక్షతన కమిటీ నియమించింది.

**77. ఆరు సూత్రాల పథకాల్లోని అంశాలకు సరికానిది?**
ఎ. రాష్ట్రంలో వెనుకబడిన ప్రాంతాల సత్వర అభివృద్ధి కోసం ప్రణాళిక సంఘం ఏర్పాటు
బి. విద్యాసంస్థల్లో రాష్ట్రానికి అంత ఒకే విధానాన్ని, ఉన్నత వసతులు పెంచడానికి ఒక కేంద్రీయ విశ్వవిద్యాలయం స్థాపించాలి
సి. ఉద్యోగ నియామకాలు, సీనియార్టీ అండ్ ప్రమోషన్స్ వంటి విషయాల్లో ఉత్పన్నమయ్యే ఫిర్యాదులను పరిశీలించడానికి అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను నియమించాలి

**పై వాక్యాల్లో సరైనది/సరికానిది ఏది?**
ఎ) ఎ, బి, సి సరైనవి బి) ఎ, బి సరైనవి
సి) సి సరైనది డి) ఏదీకాదు
**జవాబు : డి**

**వివరణ –** ఆరు సూత్రాల పథకం
1. రాష్ట్రంలో వెనుకబడ్డ ప్రాంతాల అభివృద్ధి కోసం అదేవిధంగా రాజధాని ప్రగతి కోసం నిధులను కేటాయించాలి. దీనికోసం ప్రణాళికలను తయారుచేయాలి. ఇందుకోసం వెనుకబడిన ప్రాంతాలను ప్రాతినిధ్యం వహించే శాసనసభ్యులతో పాటు ఇతర నిపుణులకు భాగస్వామ్యం కల్పిస్తూ రాష్ట్రస్థాయి ప్రణాళికా బోర్డును, వెనుకబడిన ప్రాంతాలకు సంబంధించి ఉపసంఘాలను నియమించాలి.
2. విద్యాసంస్థల్లో స్థానిక అభ్యర్థులకు ప్రాధాన్యతనిచ్చే విషయంలో రాష్ట్రానికంతా ఒకే విధానాన్ని పాటించాలి. రాజధాని ప్రాంతంలో ఉన్నత విద్యావంతులను పెంచడానికి కేంద్ర విశ్వవిద్యాలయాన్ని స్థాపించాలి.
3. ఒక నిర్ణీత స్థాయి వరకు ప్రభుత్వ ఉద్యోగ నియామకాల్లో స్థానికులకే ప్రాధాన్యం ఇవ్వాలి. ప్రమోషన్ల విషయంలో కూడా ఒక నిర్ణీత స్థాయి వరకు ఈ నిబంధనలు పాటించాలి
4. ఉద్యోగ నియామకాలు, సీనియారిటీ, ప్రమోషన్ వంటి విషయాల్లో వచ్చే ఫిర్యాదులను పరిశీలించడానికి ఉన్నతాధికారులు ఉన్న ఒక అడ్మినిస్ట్రేటివ్ ట్రిబ్యునల్‌ను నియమించాలి. ఈ ట్రిబ్యునల్ ఇచ్చే తీర్పులను రాష్ట్ర ప్రభుత్వం విధిగా అమలు చేయాలి
5. పై సూత్రాలను పాటించడంలో ఎదురయ్యే న్యాయమైన చిక్కులను, అనిశ్చితి పరిస్థితులను నివారించడానికి భారత రాజ్యాంగాన్ని సవరించే అధికారాన్ని రాష్ట్రపతికి కల్పించాలి
6. పైన సూచించిన వాటిని పాటిస్తే ముల్కీ నిబంధనలు, తెలంగాణ ప్రాంతీయ కమిటీ కొనసాగింపు అవసరమవుతాయి.

**దొమ్మటి తిరుపతి**
ఫ్యాకల్టీ,
ఎస్ జే ట్యుటోరియల్స్

## విద్య, ఉద్యోగ సమాచారం

### ఐఐటీలో...
**జమ్మూలోని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (ఐఐటీ)లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 11
- **పోస్టులు:** రిజిస్ట్రార్, అసిస్టెంట్ వర్క్‌షాప్ ఆఫీసర్, ల్యాబొరేటరీ అసిస్టెంట్
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 2
- **వెబ్‌సైట్:** https://www.iitjammu.ac.in

### కోల్ మైన్స్....
**భారత ప్రభుత్వ సంస్థ కోల్ మైన్స్ ప్రావిడెంట్ ఫండ్ ఆర్గనైజేషన్‌లో కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 44
- **పోస్టులు:** అడిషనల్ కమిషనర్, ఫైనాన్షియల్ అడ్వైజర్, సీనియర్ ఫైనాన్షియల్ ఆఫీసర్, ఏఈ, స్టెనోగ్రాఫర్ తదితరాలు
- **దరఖాస్తు:** ఆఫ్‌లైన్‌లో
- **చివరితేదీ:** నవంబర్ 8
- **వెబ్‌సైట్:** www.cmpfo.gov.in

### ఎన్‌టీపీసీలో....
**ఎన్‌టీపీసీ లిమిటెడ్‌లో ఫిక్స్‌డ్ టర్మ్ ప్రాతిపదికన కింది పోస్టుల భర్తీకి ప్రకటన విడుదలైంది.**
- **మొత్తం ఖాళీలు:** 50
- **పోస్టులు:** జూనియర్ ఎగ్జిక్యూటివ్ (బయోమాస్)
- **అర్హతలు:** బీఎస్సీ (అగ్రికల్చర్ సైన్స్) ఉత్తీర్ణత
- **దరఖాస్తు:** ఆన్‌లైన్‌లో
- **చివరితేదీ:** అక్టోబర్ 28
- **వెబ్‌సైట్:** www.ntpc.co.in

### ఆన్‌లైన్‌లో స్టడీ మెటీరియల్
**పోటీ పరీక్షల ప్రత్యేకం**
- గ్రూప్స్ : ఉద్యమ చరిత్ర, జాగ్రఫీ కోసం పై క్యూఆర్ కోడ్‌ను స్కాన్ చేయండి.

# 'ఎల్ టీటీఈ'కి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్?

**అక్టోబర్ 08 తరువాయి**

**క్షిపణులు**

**47. భారత్, ఫ్రాన్స్‌లు ఏ సంవత్సరం నుంచి శక్తి అనే సంయుక్త సైనిక విన్యాసాలను నిర్వహిస్తున్నాయి?**
ఎ) 2008 బి) 2003
సి) 2011 డి) 2014

**48. నోమాడిక్ ఎలిఫెంట్ అనే సంయుక్త విన్యాసాలను భారత్ ఏ దేశంతో కలిసి నిర్వహిస్తుంది ?**
ఎ) అమెరికా బి) మంగోలియా
సి) జపాన్ డి) ఫ్రాన్స్

**49. భారత నావికాదళం నౌకలకు సంబంధించి కింది వాటిలో సరికాని జత?**
ఎ) Aircraft carrier-INS విక్రమాదిత్య
బి) Landing Ship Tanks-INS శార్దూల్
సి) Frigated-INS జలాశ్వ
డి) Destroyers-INS రాజ్‌పుత్

**50. INS–సహ్యాద్రి అనేది?**
ఎ) విధ్వంసకారి
బి) ఉభయచర నౌక
సి) చిన్నరకం యుద్ధనౌక
డి) గస్తీ నౌక

**51. రాజ్‌పుత్ తరగతికి చెందిన విధ్వంసకారిని రూపొందించినది?**
ఎ) ఉక్రెయిన్
బి) మజ్‌గావ్ డాక్ లిమిటెడ్
సి) రష్యా డి) GRSE

**52. భారత్, దక్షిణ కొరియా సంయుక్తంగా రూపొందిస్తున్న గస్తీ నౌకలు ఏ తరగతికి చెందినవి?**
ఎ) సరయు బి) సుకన్య
సి) కార్‌నికోబార్ డి) బంగారం

**53. కింది వాటిలో 2014, ఆగస్టు 14న ప్రమాదవశాత్తు పేలి, మునిగిపోయిన జలాంతర్గామి?**
ఎ) INS–సింధూ ధ్వజ్
బి) INS–సింధూ విజయ్
సి) INS–శిశుమార్
డి) INS–సింధూ రక్షక్

**54. INS అస్త్రధరణి అనేది?**
ఎ) Torpedo Recovery Vehicle
బి) Fleet Tanker
సి) Destroyer
డి) Corvette

**55. భారతదేశం అకుల తరగతికి చెందిన అణు సామర్థ్యం కలిగిన జలాంతర్గామి INS చక్రను ఏ దేశం నుంచి పొందింది?**
ఎ) ఉక్రెయిన్ బి) రష్యా
సి) దక్షిణ కొరియా డి) ఇజ్రాయెల్

**56. 2008లో ముంబై దాడులు ఎదుర్కొనడానికి చేపట్టిన మిలిటరీ ఆపరేషన్?**
ఎ) Operation Cyclone
బి) Operation Cactus
సి) Operation Goodwill
డి) Operation Surya Hope

**57. శ్రీలంకలోని LTTEకి వ్యతిరేకంగా భారత సైన్యం చేపట్టిన ఆపరేషన్?**
ఎ) Operation Pawan
బి) Operation All Out
సి) Operation Viraat
డి) Operation Trishul

**58. కింది వాటిలో సరికాని జత?**
ఎ) Operation Pawan-1987
బి) Operation Viraat-1987
సి) Operation Trishul- 1988
డి) Operation Checkmate-1988

**59. కింది వాటిలో నేపాల్‌లో భూకంపం సందర్భంగా భారత సైన్యం చేపట్టిన సహాయ కార్యక్రమం?**
ఎ) Operation Black - Tornedo
బి) Operation Maitri
సి) Operation Rajiv
డి) Operation Surya Hope

**60. Eagle mission–4 అని కూడా పిలిచే ఆపరేషన్?**
ఎ) Operation Poomalai
బి) Operation Safed Sagar
సి) Operation Rahat
డి) Operation Maitri

**61. జతపరచండి.**
ఎ. భూతలం–భూతలం 1. బ్రహ్మోస్
బి. గగనతలం–భూతలం 2. ఆకాశ్
సి. భూతలం–గగనతలం 3. అస్త్ర
డి. గగనతలం–గగనతలం 4. పృథ్వీ
ఎ) ఎ–4, బి–1, సి–2, డి–3
బి) ఎ–2, బి–1, సి–4, డి–3
సి) ఎ–4, బి–1, సి–3, డి–2
డి) ఎ–2, బి–1, సి–3, డి–4

**62. కింది వాటిని వాటి పరిధి ఆధారంగా జతపరచండి.**
ఎ. టాక్టికల్ బాలిస్టిక్ క్షిపణి 1. 300–3500 కి.మీ
బి. థియేటర్ బాలిస్టిక్ క్షిపణి 2. 3,500–5,500 కి.మీ
సి. ఇంటర్మీడియట్ రేంజ్ బాలిస్టిక్ క్షిపణి 3. 5,500 కి.మీ కంటే ఎక్కువ
డి. ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి 4. 150–300 కి.మీ
ఎ) ఎ–4, బి–2, సి–1, డి–3
బి) ఎ–1, బి–2, సి–4, డి–3
సి) ఎ–4, బి–1, సి–2, డి–3
డి) ఎ–1, బి–4, సి–2, డి–3

**63. క్షిపణి అభివృద్ధి కార్యక్రమాలను వాటి ప్రారంభ సంవత్సరాలతో జతపరచండి.**
ఎ. ప్రాజెక్ట్ ఇండిగో 1. 1970
బి. ప్రాజెక్ట్ డెవిల్ 2. 1980
సి. IGMDP 3. 1960
ఎ) ఎ–2, బి–1, సి–3
బి) ఎ–1, బి–2, సి–3
సి) ఎ–3, బి–1, సి–2
డి) ఎ–1, బి–3, సి–2

**64. జతపరచండి.**
ఎ. అగ్ని–1 1. BVRAAM
బి. అగ్ని–3 2. ICBM
సి. అగ్ని–5 3. IRBM
డి. అస్త్ర 4. SRBM
ఎ) ఎ–2, బి–3, సి–4, డి–1
బి) ఎ–4, బి–3, సి–2, డి–1
సి) ఎ–3, బి–2, సి–4, డి–1
డి) ఎ–3, బి–4, సి–2, డి–1

**65. భారత సైనిక విభాగాలను వాటి నినాదాలతో జతపరచండి.**
ఎ. భారత వైమానిక దళం 1. Service before Self
బి. భారత నావికా దళం 2. Touch the sky with glory
సి. భారత సైనిక దళం 3. May the lord of water be auspicious unto us
ఎ) ఎ–3, బి–1, సి–2
బి) ఎ–3, బి–2, సి–1
సి) ఎ–2, బి–3, సి–1
డి) ఎ–2, బి–1, సి–3

**66. సంస్థలను వాటి ప్రధాన స్థావరాలతో జతపరచండి.**
ఎ. National Defence Academy 1. గయ
బి. Indian Military Academy 2. పుణె
సి. Officers Training Academy 3. సిమ్లా
డి. Army Training Command 4. డెహ్రాడూన్
ఎ) ఎ–2, బి–3, సి–1, డి–4
బి) ఎ–2, బి–1, సి–4, డి–3
సి) ఎ–2, బి–1, సి–3, డి–4
డి) ఎ–2, బి–4, సి–1, డి–3

**67. కింది సైనిక విన్యాసాలను భారత్ ఏ దేశంతో కలిసి సంయుక్తంగా జరుపుతుందో జతపరచండి.**
ఎ. వరుణ్ 1. సింగపూర్
బి. సింబెక్స్ 2. అమెరికా
సి. మలబార్ 3. రష్యా
డి. ఇంద్ర 4. ఫ్రాన్స్
ఎ) ఎ–3, బి–1, సి–4, డి–2
బి) ఎ–3, బి–1, సి–2, డి–4
సి) ఎ–4, బి–1, సి–2, డి–3
డి) ఎ–2, బి–1, సి–4, డి–3

**68. సంస్థలను వాటి ప్రధాన కార్యాలయాలతో జతపరచండి.**
ఎ. Hindusthan Aeronautics 1. హైదరాబాద్
బి. Bharat Dynamics 2. బెంగళూరు
సి. Mazagon Dock Ltd 3. కలకత్తా
డి. Garden Reach Ship Builders and Engineers 4. ముంబై
ఎ) ఎ–3, బి–2, సి–4, డి–1
బి) ఎ–3, బి–1, సి–4, డి–2
సి) ఎ–2, బి–3, సి–4, డి–1
డి) ఎ–2, బి–1, సి–4, డి–3

**69. భారత సైన్యం నిర్వహించిన మిలిటరీ ఆపరేషన్లను వాటిని చేపట్టిన సంవత్సరంతో జతపరచండి.**
ఎ. Operation Vijay 1. 2015
బి. Operation Maitri 2. 1961
సి. Operation Surya Hope 3. 2016
డి. India Surgical Strike 4. 2013
ఎ) ఎ–2, బి–1, సి–4, డి–3
బి) ఎ–4, బి–1, సి–2, డి–3
సి) ఎ–1, బి–2, సి–4, డి–3
డి) ఎ–1, బి–4, సి–2, డి–3

**70. కింది వాటిలో వేటిని ఖండాంతర బాలిస్టిక్ క్షిపణులు కలిగి ఉంటాయి?**
1. శక్తిని అందించి, నియంత్రణ చేయగల ప్రయాణ పథం
2. బహిర్గత నియంత్రణలు లేని స్వేచ్ఛా ప్రయాణ పథం
3. పునఃప్రవేశ దశ
ఎ) 1, 2 బి) 1, 3
సి) 2, 3 డి) 1, 2, 3

**71. థియేటర్ బాలిస్టిక్ క్షిపణి వినియోగించడంలో ప్రధాన ఉద్దేశాలను గుర్తించండి.**
1. వీటిలో మధ్యశ్రేణి క్షిపణులను మోహరిస్తారు
2. ఒక ప్రాంతీయ పరిధిలో సైనిక కార్యక్రమాలు నిర్వహిస్తారు
3. అగ్ని–5, Minuteman (USA)లో థియేటర్ బాలిస్టిక్ క్షిపణులు దీనికి ఉదాహరణలు
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 2, 3 డి) 1, 3

**72. కింది సంస్థల్లో వేటిని కలపడం వల్ల 1958లో రక్షణ పరిశోధన, అభివృద్ధి సంస్థను ఏర్పరిచారు?**
1. Technical Development Establishment
2. Directorate of Technical Development and Production
3. Defence Science Organisation
ఎ) 1, 2, 3 బి) 1, 2
సి) 1, 3 డి) 2, 3

**73. బ్రహ్మోస్ క్షిపణికి సంబంధించి కింది వాటిలో సరైనది గుర్తించండి.**
1. ఇది భూతలంపై ఉన్న లక్ష్యాలను ఛేదించే క్రూయిజ్ క్షిపణి
2. ఇది సూపర్ సోనిక్ వేగంతో ప్రయాణిస్తుంది
3. భారత్, రష్యాలు దీన్ని సంయుక్తంగా రూపొందిస్తున్నాయి
4. సూపర్‌సోనిక్ వేగాన్ని కలిగి ఉండే మరో బ్రహ్మోస్–2 క్షిపణి
ఎ) 1, 2, 3, 4 బి) 1, 2, 3
సి) 1, 3, 4 డి) 2, 3, 4

**74. పృథ్వీ క్షిపణికి సంబంధించి కింది వాటిలో సరైనవి?**
1. IGMDP కార్యక్రమంలో రూపొందించిన మొదటి క్షిపణి పృథ్వీ
2. ఇది భూతం నుంచి భూతలానికి ప్రయోగించగల మధ్యశ్రేణి క్షిపణి
3. 350 కిలోమీటర్ల పరిధిలోని లక్ష్యాలను ఛేదించగల, ద్రవ ఇంధనంతో నడిచే ఒకే అంచెగలది
4. దీన్ని భారత త్రివిధ దళాలు వినియోగించుకునేలా రూపొందించారు
ఎ) 1, 2, 3 బి) 2, 3, 4
సి) 1, 3, 4 డి) 1, 2, 3, 4

**75. ఇంద్రకు సంబంధించి కింది వాటిలో సరైనవి?**
1. ఇది 2003 నుంచి చేపడుతున్న ద్వైవార్షిక సంయుక్త సైనిక విన్యాసాలు
2. వీటిని భారత్, రష్యా సంయుక్తంగా నిర్వహిస్తున్నాయి
ఎ) 1, 2 బి) 1
సి) 2 డి) పైవేవీ కాదు

**76. కింది వాటిలో సరైనవి గుర్తించండి.**
1. భారత రాష్ట్రపతి ఆధ్వర్యంలో జరిగే ఫ్లీట్ రివ్యూ తొలిసారి 1954, అక్టోబర్ 10న నిర్వహించారు
2. దీన్నే స్నేహానికి వారధులు అనే పేరుతో నిర్వహించారు
ఎ) 1, 2 బి) 2
సి) 1 డి) పైవేవీ కావు

**జవాబులు**

| | | | |
|---|---|---|---|
| 47.సి | 48.బి | 49.సి | 50.సి |
| 51.ఎ | 52.సి | 53.డి | 54.ఎ |
| 55.బి | 56.ఎ | 57.ఎ | 58.బి |
| 59.బి | 60.ఎ | 61.ఎ | 62.సి |
| 63.సి | 64.బి | 65.సి | 66.డి |
| 67.సి | 68.డి | 69.డి | 70.డి |
| 71.బి | 72.ఎ | 73.బి | 74.డి |
| 75.ఎ | 76.సి | | |

**తెలుగు అకాడమీ సౌజన్యంతో..**

గ్రూప్స్ ప్రత్యేకం
సైన్స్ అండ్ టెక్నాలజీ